
06-04-2025
ఆదివారం
మల్కాజిగిరి
jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 196 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి










## సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు

2 లో

## ప్రజల బాగోగులు మా కర్తవ్యం

3 లో



# రక్షణ ఒప్పందంపై భారత్.. లంక సంతకాలు

- మరింతగా ద్వైపాక్షిక సహకారానికి విస్తృత వ్యూహపత్రాన్ని వివరించిన ప్రధాని మోడీ
- మోడీకి శ్రీలంక మిత్ర భూషణ అవార్డు

**జయభేరి, కొలంబో, ఏప్రిల్ 5 :**

భారత్, శ్రీలంక ప్రప్రథమంగా ఆశావహ రక్షణ సహకార ఒప్పందంపై శనివారం సంతకాలు చేశాయి. మరింతగా ద్వైపాక్షిక సహకారానికి విస్తృత వ్యూహపత్రాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వివరించారు. రెండు దేశాల భద్రత పరస్పరం ముడిపడి ఉన్నదని, పరస్పర ఆధారితం అని మోడీ స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకె మధ్య విస్తృత చర్చల దరిమిలా రెండు దేశాలు సంతకం చేసిన ఏడు కీలక ఒప్పందాల్లో రక్షణ ఒప్పందం ఒకటి. వ్యూహాత్మక సంబంధాల పెంపుదలకు దోహదం చేసేదిగా భావిస్తున్న రక్షణ ఒప్పందం ఆ ద్వీప దేశంలో భారత శాంతి పరిరక్షక దళం (ఐపికెఎఫ్)జోక్యం చేసుకున్న సుమారు నాలుగు దశాబ్దాల తరువాత చోటు చేసుకున్నది. 'మా భద్రత ప్రయోజనాలు ఒకేవిధమైనవని మేము భావిస్తుంటాం. రెండు దేశాల భద్రత ఒకదానితో ఒకటి ముడిపడినది, పరస్పర ఆధారితమైనది' అని మోడీ తన మీడియా ప్రకటనలో తెలియజేశారు.'భారత ప్రయోజనాల పట్ల అధ్యక్షుడు దిసనాయకె సున్నితత్వానికి ఆయనకు కృతజ్ఞుడిని. రక్షణ సహకారంలో ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకోవడాన్ని మేము స్వాగతిస్తున్నాం' అని ఆయన తెలిపారు. భారత భద్రత ప్రయోజనాలకు భంగకరమైన రీతిలో తమ భూభాగాన్ని వినియోగించుకోవడానికి

...మిగతాది 2 లో

# తెలంగాణ కొత్త సిఎస్ గా కె.రామకృష్ణారావు ?



**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది, 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి, 2021 జనవరి నుంచి సిఎస్ గా వ్యవహరిస్తున్నారు. ఆమె పదవి కాలం వచ్చే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే తదుపరి సిఎస్ గా కె. రామకృష్ణారావు, పేరును ఖరారు చేసినట్లు సమాచారం.1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన రామకృష్ణారావు తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు వచ్చే ఆగస్టులో రిటైర్ కానున్నారు. ప్రస్తుతమున్న ఐఏఎస్‌ల్లో శశాంక్గోయల్ తరువాత సీనియర్‌గా రామకృష్ణారావు ఉన్నారు. ఆయన కున్న అనుభవం తొడ్పడు అవుతుందని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆయనను సీఎస్‌గా నియమించాలనే ఆలోచన చేసినట్లుగా సమాచారం. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి, తన సర్వీసుకు వీఆర్ఎస్ తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లుగా తెలిసింది. ఆమె వీఆర్ఎస్నిర్ణయాన్ని వచ్చేవారం ప్రకటించనున్నట్లుగా సమాచారం. దీంతో కొత్త సీఎస్‌గా కె. రామకృష్ణారావును నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లుగా సమాచారం. వాస్తవంగా శాంతి కుమారి ఈనెలఖరున పదవీ విరమణ చేయనున్నారు. అంత కంటే ముందుగానే ఆమె వీఆర్ఎస్ తీసుకోవాలని ఆలోచన చేస్తున్నట్లుగా తెలిసింది. వీఆర్ఎస్ తరువాత శాంతి కుమారి ని చీఫ్ఇన్ఫర్మేషన్కమిషనర్‌గా నియమించ నున్నట్లుగా సమాచారం. ఆమె నియామకం ఇప్పటికే ఖరారు అయిందని, కేవలం అధికారిక ప్రక్రియ మాత్రమే జరగాల్సి ఉందని తెలిసింది. వచ్చే వారం సమాచార కమిషనర్‌లకు సంబంధించిన నియామక సమావేశం జరగనున్నట్లు గా తెలిసింది.

# జపాన్ కు రేవంత్

- భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 5:**

తెలంగాణకు భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తాజాగా ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరారు అయ్యింది. ఏప్రిల్ 15 నుంచి అక్కడ పర్యటించనున్నారు. పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ టూర్ ఓకే అయ్యింది. ఏప్రిల్ 15 నుంచి 23 వరకు ఒకాసా ఎక్స్‌పో2025 హాజరుకానున్నారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు వెళ్తున్నారు. జపాన్ పర్యటన విజయవంతం చేయడంపై దృష్టి పెట్టారు అధికారులు.సీఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యే ప్రణాళికను పరిశ్రమల శాఖ రెడీ చేసినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. జపాన్ లోని ఫేమస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఒప్పందాలపై చర్చించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు అధికారులు. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జులైలో అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారుల కసరత్తు ముమ్మరంగా సాగుతోంది.దాదాపు ఎనిమిది రోజులు జపాన్ పర్యటనలో ఉండనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టుబడులను రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతోపాటు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందిగా వారిని కోరే అవకాశం ఉంది. మరోవైపు ఒసాకాలో జరిగే ఇండస్ట్రియల్

...మిగతాది 2 లో



# మాజీమంత్రి విడుదల రజని పై కేసు


- ఐపీసీ సెక్షన్ 386ని చేర్పు



**జయభేరి, అమరావతి, ఏప్రిల్ 05 :**

విజిలెన్స్ తనిఖీల పేరుతో స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి సొమ్ము వసూలు చేసిన కేసులో మాజీ మంత్రి విడదల రజిని, తదితరుల పై పదేళ్ల వరకు జైలుశిక్షకు వీలున్న ఐపీసీ సెక్షన్ 386ని చేర్చినట్లు ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి 2.20 కోట్లు వసూలు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం రజిని, ఆమె మరిది గోపి పిటిషన్లు వేశారు.కేసు నమోదు వెనుక రాజకీయ కారణాలున్నాయిని పిటిషనర్ల న్యాయవాదులు వాదించారు. విజిలెన్స్ విచారణకు పిటిషనర్లు సహకరించారని బెయిలు మంజూరు చేస్తే దర్యాప్తునకు అవరోధం

...మిగతాది 2 లో



# పిఠాపురంలో టీడీపీ వర్సెస్ జనసేన

- జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు పిఠాపురంలో ఊహించని షాక్
- తెలుగు దేశం పార్టీ కార్యకర్తల నుంచి నిరసన సెగ
- నాగబాబు గో బ్యాక్

**జయభేరి, కాకినాడ, ఏప్రిల్ 5:**

అంతా అంటున్నట్టే రాజకీయ మారుతోంది. పిఠాపురం కూటమిలో చిచ్చు మొదలైంది. నాగబాబు మంట రాజుకుంది. నియోజకవర్గంలో మొదటిరోజు నాగబాబు పర్యటన పండుగలా సాగింది. జనసేన, టీడీపీ శ్రేణులు మెగా బ్రదర్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జై జనసేన, జై టీడీపీ, జై పవన్ కల్యాణ్, జై నాగబాబు, జై వర్మ.. నినాదాలతో హోరెత్తించారు. ఫస్ట్ డే.. గొల్లప్రోలులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు నాగబాబు. సెకండ్ డే కూడా అంతే ఉత్సాహంతో బయటకు వచ్చారు. కానీ_ _ _ ఈసారి సీన్ మారింది. రెండోరోజుకు వచ్చేసరికి ఏదో

...మిగతాది 2 లో

# కపట ప్రేమేనని నిరూపించుకున్న ఎన్నికల గాంధీలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 5 :**

దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూడీ

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## రక్షణ ఒప్పందంపై సంతకాలు

శ్రీలంక అనుమతించబోదని ప్రధాని మోడీకి దిసనాయకె హామీ ఇచ్చారు. అవసరమైన సమయాల్లో శ్రీలంకకు భారత సహాయం, కొనసాగుతున్న సంఘీభావం ఎంతగానో అభినందనీయం అని కూడా మోడీతో చెప్పానని ఆయన తెలిపారు. ఉభయ దేశాలు సంతకం చేసిన మరొక ముఖ్యమైన ఒప్పందం ఇంధన శక్తి కేంద్రంగా ట్రిన్‌కోమలిని అభివృద్ధిచేయడానికి ఉద్దేశించినది. ప్రధాని మోడీ, అధ్యక్షుడు దిసనాయకె వర్చువల్‌గా సంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టుకు కూడా ప్రారంభోత్సవం చేశారు.'సంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టు శ్రీలంక ఇంధన భద్రతకు తోడ్పడుతుంది. బహుళ ఉత్పత్తుల పైప్‌లైన్ నిర్మాణం, ఇంధన శక్తి కేంద్రంగా ట్రిన్‌కోమలి అభివృద్ధి కోసం సంతకం చేసిన ఒప్పందాల వల్ల శ్రీలంక ప్రజలు అందరూ లబ్ధి పొందుతారు' అని మోడీ తెలియజేశారు. రెండు దేశాల మధ్య గ్రిడ్ అనుసంధాన ఒప్పందం వల్ల విద్యుత్ ఎగుమతికి శ్రీలంకకు మార్గాలు ఏర్పడతాయని ఆయన సూచించారు. భారత పొరుగుదేశాలు ప్రథమం విధానంలోను, 'మహాసాగర్' లక్ష్యంలోను శ్రీలంకకు 'ప్రత్యేక స్థానం' ఉందని మోడీ చెప్పారు. 'అధ్యక్షుడు దిసనాయకె భారత పర్యటన దరిమిలా గడచిన నాలుగు మాసాల్లో మా సహకారం గణనీయంగా పురోగమించింది' అన ఆయన తెలిపారు.ప్రధాని మోడీ బ్యాంకాక్ పర్యటన ముగించుకుని శ్రీలంక రాజధాని చేరుకున్న మరునాడు ఆయనకు, దిసనాయకెకు మధ్య చర్చలు జరిగాయి. మోడీ బ్యాంకాక్‌లో బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సుకు హాజరైన విషయం విదితమే. చర్చలకు ముందు మోడీకి శ్రీలంకరాజధాని నడిబొడ్డున చారిత్రక ఇండిపెండెన్స్ స్కేర్‌లో వైభవోపేతంగా స్వాగతం లభించింది. ఒక విదేశీ నేలకు అటువంటి గౌరవం లభించడం ఇదే మొదటిసారి. శ్రీలంక జాతీయ దినోత్సవాల వేదిక అయిన ఇండిపెండెన్స్ స్కేర్‌లో ప్రధాని మోడీకి అధ్యక్షుడు దిసనాయకె స్వాగతం పలికారు. 1948లో బ్రిటిష్ పాలన నుంచి ద్వీప దేశానికి లభించిన స్వాతంత్ర్యానికి గుర్తుగా నిర్మించిన ఇండిపెండెన్స్ మెమోరియల్ హాల్ నుంచి ఆ కూడలికి ఆ పేరు వచ్చింది.

**మోడీకి శ్రీలంక మిత్ర భూషణ అవార్డు**

భారత్‌శ్రీలంక సంబంధాలను బలోపేతం కోసం చేసిన కృషికి గుర్తింపుగా, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిష్టాత్మక మిత్ర విభూషణ పురస్కారం ప్రకటించింది శ్రీలంక ప్రభుత్వం. ఇది ప్రధాని మోదీకి లభించిన 22వ అంతర్జాతీయ పురస్కారం. మిత్ర విభూషణ పురస్కారం అనేది దేశాధినేతలకు శ్రీలంక ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పౌర పురస్కారం. కొలంబోలో జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకే ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రధాని నరేంద్ర మోదీకి ప్రదానం చేశారు. శ్రీలంకతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్న ప్రపంచ దేశాల నాయకులను గౌరవించడానికి ప్రత్యేకంగా ఈ అవార్డును రూపొందించారుభారత ప్రధాని నరేంద్ర మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం "శ్రీలంక మిత్ర విభూషణ" ప్రదానం చేయాలని నిర్ణయించిందని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. ప్రధాని మోదీ ఈ గౌరవానికి ఎంతో అర్హులని మేం దృఢంగా విశ్వసిస్తున్నాం" " అని లంక అధ్యక్షుడు దిస్సనాయకే అన్నారు. కాగా పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ గౌరవం కేవలం వ్యక్తిగత గుర్తింపు కాదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమని అన్నారు. అలాగే పురస్కారం అందించిన శ్రీలంక అధ్యక్షుడికి, ప్రభుత్వానికి, శ్రీలంక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ప్రధాని మోదీ. రెండు పొరుగు దేశాల మధ్య దీర్ఘకాల సంబంధానికి, బలమైన స్నేహానికి ఈ గౌరవం నిదర్శనంగా నిలుస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## జపాన్ కు రేవంత్

ఎక్స్ పో2025లో సీఎం రేవంత్ టీమ్ పాల్గొంటుంది. తెలంగాణలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చాలా కంపెనీలు పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని కంపెనీలు ముందుకొస్తున్న విషయాన్ని ఎక్స్‌పో ప్రస్తావించే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీల పెట్టుబడులను తెలంగాణకు ఆహ్వానించారు ముఖ్యమంత్రి.ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలావుండగా డీ లిమిటేషన్‌పై హైదరాబాద్‌లో రెండో సమావేశం నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.సమావేశానికి తర్వాత ఢిల్లీ వెళ్లి అక్కడి జపాన్ టూర్‌కి వెళ్తారని అధికార వర్గాలు చెబుతున్నాయి. గతంలో అమెరికా, దక్షిణ కొరియా దేశాలకు వెళ్లారు సీఎం రేవంత్. ఆయా కంపెనీలు ప్రతినిధులు సైతం హైదరాబాద్‌కు వచ్చిన సంగతి తెల్సిందే.

**ఇవాళ భద్రాచలానికి సీఎం**

**పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి**

ఇదిలా ఉండగా ఆదివారం భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, తదితరులు హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారులు సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అందజేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, రాములోరి కళ్యాణ వేడుకల సందర్భంగా భద్రాచలం వస్తున్నారని జిల్లా అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఎన్నికల గాంధీలు

అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణమన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తనకుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరఫున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్‌తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

## హైదరాబాద్ విద్యార్థులు.. తల్లిదండ్రుల ధర్నా


- తెలంగాణలో తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేయడంపై నిరసన

జయభేరి, హైదరాబాద్:

రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఆదేశాలను పలువురు నిరసిస్తున్నారు. అందులో భాగంగా శాంతియుత సంఘీభావ ప్రదర్శనగా పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు ధర్నాను నిర్వహించారు. తెలంగాణ విద్యా శాఖ ఇటీవలి ఆదేశం పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులలో విస్తృత ఆందోళనను రేకెత్తించింది. ఇది వారి విద్యా స్వేచ్ఛను పరిమితం చేస్తుందని, వారి భాషా ప్రాధాన్యతలను విస్మరిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. చాలా మంది తల్లిదండ్రులు, ముఖ్యంగా తెలుగు మాట్లాడని వర్గాలకు చెందిన పిల్లలు, తరచుగా వేరే ప్రాంతాలకు వెళ్లే కుటుంబాల తల్లిదండ్రులు ఈ విధానం ఇప్పటికే వైవిధ్యమైన విద్యా వాతావరణంలో సృష్టించే సవాళ్లను ఉటంకిస్తూ తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

# సెంట్రల్ వక్స్ బోర్డ్ సవరణ బిల్లు 2025

## రాజ్యాంగ విరుద్ధమ? మత విద్వేషమా!? సెక్యులరిజమా!?




జయభేరి, హైదరాబాద్:

2025 కేంద్ర బక్స్ బోర్డు సవరణ బిల్లు ఎగువ సభ, దిగువసభలో ఆమోదం పొందింది. సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లు 2025 పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దగ్గర నుంచి ప్రతిపక్ష పార్టీలు దీన్ని విభేదిస్తున్నాయి. ముస్లింలకు హక్కును కల్పిస్తుందని వాళ్లందరినీ ఏకతాటిపై నడిపిస్తుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ప్రతిపక్షం మాత్రం ఇది రాజ్యాంగ వ్యతిరేకమని ముస్లింలను ద్వితీయ శ్రేణి కింద పరిగణలోకి తీసుకుంటూ వారిని విభజించే చర్యకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని ఖరాఖండిగా చెబుతోంది. మొత్తానికి పార్లమెంటులో 125 మంది ఆమోదం తెలుపగా 95 మంది వ్యతిరేకతను వక్స్ బోర్డు సవరణ బిల్లుకు తెలియజేశారు.మొత్తం మీద అర్ధరాత్రి రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందుకుంది. ఎగువసభ దిగువసభలో ఆమోదం పొందుకున్న తర్వాత రాష్ట్రపతి ఆమోద ముద్రతో రాజ్యాంగబద్ధంగా సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లు పరిగణలోకి తీసుకోబడుతుంది. నిజానికి ముస్లింల "లా" అనేక నియమ నిబంధనలతో ఉంటుంది. బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కొక్క మత విశ్వాసాలను విభజిస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే పనిలో నిమగ్నమై రాష్ట్రాలపై ఒత్తిడిని పెంచుతుంది. అదే క్రమంలో దక్షిణ భారతదేశంలో ఆయా రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దుతూ కచ్చితంగా అధికార భాషగా ప్రకటించాలని బిజెపి ప్రభుత్వం చూస్తుంది. బిజెపి ప్రభుత్వంలో అటు క్రిస్టియన్లకు ఇటు మైనారిటీలకి రాజ్యాంగపు హక్కులను కాలరాసే ప్రయత్నంలో సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లు తీసుకొచ్చిందని ప్రతిపక్షాలు ఘంటాపరంగా చెబుతున్నప్పటికీ, అధికార పక్షం మాత్రం అర్ధరాత్రి 12 గంటలకి సెంట్రల్ వక్స్బోర్డు సవరణ బిల్లును ఆమోదం తెలపడం రాష్ట్రపతికి అందజేయడం, ఆ పనులు జరిగిపోతూనే ఉన్నాయి.. వాస్తవానికి సెంట్రల్ కౌన్సిల్లో ముస్లింలకి రెండు స్థానాలు హిందువులకి నాలుగు స్థానాలు మిగతా వారికి మరొక స్థానం ఉంటుంది. దీనివల్ల ముస్లింలకి ఇలాంటి హాని గాని జరగదు అని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రాజ్యాంగానికి లోబడి రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వం పనిచేసే విధానానికి ఎప్పుడో స్వస్తి పలికిందని చెప్పాలి. ఎందుకంటే బిజెపి ప్రభుత్వంలో ఒకవైపు నక్సలిజాన్ని ఏరి పారేస్తూ చత్తీస్గడ్ లో మారణ హోమాన్ని సృష్టిస్తూ ఏరి వేత కార్యక్రమాన్ని సక్సెస్ చేసుకుంది బిజెపి ప్రభుత్వం. ఇంకోవైపు తెలుగు రాష్ట్రాల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ హత్యలకు దారితీసే విధంగా భయంకరమైన పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రజలు ఉండేలా వాతావరణ పరిస్థితిని మార్చేస్తోంది. అలాగే ముస్లిం తలాక్ ను కూడా తీసేసిన బిజెపి పార్టీ ఈరోజున 2025 సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లు ద్వారా పూర్తిగా వర్క్స్ భూములను కూడా మింగే ప్రయత్నం కూడా మానుకోవట్లేదనీ ముస్లిం సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతోంది. నిజానికి దేశంలో వర్క్స్ బోర్డు ఎంతో విలువైన భూములుగా ఉన్నాయి. వాటిని ఎలాగైనా కాజేయాలని ఉద్దేశంతోటే 2025 సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లుకు బిజెపి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సెంట్రల్ బాక్స్ బోర్డు సవరణ బిల్లు ద్వారా ముస్లింలలో మత విశ్వాసాలను దెబ్బ కొట్టడం, వారిని విభజించి వేరుగా పరిపాలించడం కచ్చితంగా జరుగుతుంది. దేశంలో ముస్లింలపై ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలో 2025 వర్క్స్ బోర్డు సవరణ బిల్లుకు కాలు దువ్వడం ముస్లింలను వేరుచేసి వారిని దేశం నుండి లేకుండా చేయడం అనేది ఒక వైపు నుంచి వస్తున్న వాదన... దీనిపై కాంగ్రెస్ పార్టీ డీఎంకే వైఎస్సార్సీ పార్టీ తదితర పార్టీలు వివేదిస్తున్నప్పటికీ 128 మెజారిటీ ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును రాష్ట్రపతి దగ్గరికి పంపింది.



కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్, పొలిటికల్ ఎనలిసిస్టు, కవి, రచయిత, గాయకుడు, సామాజిక ఉద్యమకారుడు

బిజెపి పాలిత ప్రాంతాల్లో ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో ఆడపిల్లలపై అత్యాచారాలు ఇతర మతస్తులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో బిజెపి చేసే ప్రతి పనిని ప్రజాస్వామ్యంలోనే ప్రజా సంఘవాదులు ఎవరు హర్షించడం లేదు. ఒక్క సెంట్రల్ వక్స్ బోర్డ్ సవరణ బిల్లు మాత్రమే కాకుండా గతంలో బిజెపి ప్రభుత్వం చేసిన ప్రతి పనిలో మైనారిటీలకు వ్యతిరేకంగానే పనిచేస్తుంది. ఇదే విషయం రాష్ట్ర బిజెపి నేతలు పదేపదే చెబుతున్న వాస్తవాలను కూడా మనం పరిగణలోకి తీసుకోవచ్చు. ముస్లింలు సామాజిక ఆర్థిక రాజకీయ హక్కులను కోల్పోతుందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఎంఐఎం పార్టీ చెబుతున్నప్పటికీ వారి మాటలు బుట్ట దాఖలు గానే వెళ్లిపోతున్నాయి. భారత దేశం సర్వ మతాలతో సెక్యూలరిజమ్ ఉందంటున్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు తన పని తాను చేసుకుపోతూనే ఇంకోవైపు సెక్యూల రిజం పేరుతో ఇతర మతస్తుల ఏరివేతను ప్రారంభిస్తుంది. బిజెపి ప్రభుత్వంలో ప్రధానమంత్రి ది ఒకదారి ఉంటే హోం మంత్రి అమిత్ షా తన రూటే సపరేటుగా అన్నట్టు నడుస్తూ ఉంటుంది. అన్నీ తానే చేస్తున్నట్టుగా పనిచేస్తుందని బహిరంగ ంగానే వినిపిస్తున్న వాస్తవం..
2025 వక్ష బోర్డు సవరణ బిల్లు అంటే పూర్తిగా మైనారిటీల హక్కులను కాల రాయడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను రూపుమాపడం వారిని విభజించి బలహీనపరచడం అంటూ ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్న మెజారిటీ లేకపోవడం వలన 2025 సెంట్రల్ వర్క్ సవరణ బిల్లు ఆమోదం పొందుతుంది.
ముస్లింలు దేశద్రోహుల వారిని భారతదేశంలో లేకుండా చేయాల్సిన అవసరం ఉందా...!?
భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటినుండి భారతీయ విషయంలోని ముస్లింలందరూ మేరా భారత్ మహాన్ అంటూ కొంతమంది తమ దేశభక్తిని చాటుకుంటున్న మన దేశంలో ఇతర దేశాల నుంచి వచ్చిన దేశద్రోహులు ముస్లిం మైనారిటీ లో నుంచే రావడం భారతదేశంలో నివసిస్తున్న ముస్లింలకు మరకగా మారిపోతుంది... ఇంకవైపు బీజేపీ ప్రభుత్వం వరుసగా మూడుసార్లు కేంద్ర ప్రభుత్వం లో అధికారం చలాయించడం ముస్లిం మైనారిటీలకు మింగుడు పడడం లేదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నేతల మాటల తీరు చూస్తే వారిని బీసీలకు కలపడం ససేమిరా ఒప్పుకోకపోవడం మనందరికీ తెలిసిన విషయమే... భారతదేశంలో నివసిస్తున్న ముస్లింలు అందరినీ తప్పు పట్టడం అది మంచి పద్ధతి కాదు. ముస్లిమేతర భారతదేశాన్ని చూడాలన్న బిజెపి కలలు ఆ దిశగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న పరిపాలన దీనికి సామీప్యంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా కేంద్రంలో బిజెపి పార్టీ తీసుకువచ్చిన 2025 సెంట్రల్ వర్క్ సవరణ బిల్లు ముస్లిం మైనారిటీల మత విశ్వాసాలకు వాళ్ళ హక్కులకు భంగం కలిగిస్తుంది.. విచిత్రం ఏంటంటే కేంద్ర మంత్రి రిజుజు తోనే సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లును ప్రవేశ పెట్టడం కోస మెరుపు...

## పిఠాపురంలో టీడీపీ వర్సెస్ జనసేన

తేడా కొట్టింది. జనసేన, టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట.. నాగబాబు కారు ముందు టీడీపీ నిరసన.. నాగబాబు గో బ్యాక్ అంటూ నినాదాలతో పిఠాపురం మండలం కుమారపురంలో ఉద్రిక్తత తలెత్తింది.తిట్టుకుంటాం.. కొట్టుకుంటాం.. అయినా కలిసేఉంటాం అని ఇటీవల నారా లోకేశే ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారంటే ఆ రెండు పార్టీల మధ్య సంథింగ్ సంథింగ్ అని వేరే చెప్పాల్సిన పని లేదు. ఏపీ వ్యాప్తంగా మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా.. పిఠాపురంలో మాత్రం అస్సలు సఖ్యత లేదనే అంటున్నారు. ఈమధ్య జరిగిన జయకేతనం సభలో నాగబాబు చేసిన కామెంట్స్ ఆ చిచ్చును మరింత రగిలించాయి. పిఠాపురంలో పవన్ గెలుపునకు ఆయన ఒక్కరే కారణం అంటూ పరోక్షంగా టీడీపీ నేత వర్మను టార్గెట్ చేశారని అన్నారు. జనసేనకు.. వర్మకు మధ్య ఎప్పటినుంచో కోల్డ్‌వార్ నడుస్తోంది. అది నాగబాబు వ్యాఖ్యలతో మరింత ముదిరింది. ఆ ఎఫెక్ట్.. ఇదిగో ఇప్పుడు నాగబాబు గో బ్యాక్ అంటూ టీడీపీ శ్రేణులు జెండాలతో ఆయన ముందే ఆందోళనకు దిగే వరకు వచ్చిందిజనసేన, టీడీపీ మధ్య కుమ్ములాటలు ఉన్నాయా? ఆధిపత్య పోరు నడుస్తోందా? వర్మనేనే ఎమ్మెల్యే అంటున్నారా? జనసేన మాదే పెత్తనంగా ఫీల్ అవుతున్నారా? నాగబాబు ఎంట్రీతోనే అసలు ప్రాబ్లమా? లోకల్ రచ్చ అధిష్ఠానాలకు ఇబ్బందిగా మారిందా? ఇలా అనేక అనుమానాలు ఉన్నాయి. పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణే అయినా ఆయన స్థానికంగా ఉండరు. సో, జనసేనాని వల్ల స్పెషల్‌గా వచ్చే ఇబ్బంది ఏమీ లేదు. టీడీపీ లీడర్ వర్మ లోకల్. తన సీటును పవన్‌కు త్యాగం చేసి గెలిపించారనే సింపతి కూడా ఆయనపై ఉంది. సో.. తాను ఎమ్మెల్యే కాకపోయినా ఆ క్రెడిట్ తనకే చెందుతుందనేది ఆయన ఫీలింగ్. అందుకే సుడో ఎమ్మెల్యేగా కాస్త అధికారం చెలాయించాలని అనుకోవడంలోనూ తప్పేం లేదంటున్నారు ఆయన అనుచరులు. ఇక్కడ పవర్, వర్మల మధ్య ఇష్యూస్ ఏమీ లేకపోవచ్చు. గొడవంతా జనసైనికులు, తెలుగు తమ్ముళ్ల వల్లే అంటున్నారు. నాయకులు మెచ్యూర్డ్‌గానే ఉంటున్నా.. కేడర్ మాత్రం కయ్యానికి కాలు దువ్వుతున్నారని.. కూటమికి లేనిపోని ఇబ్బందులు తీసుకొస్తున్నారని అంటున్నారు. అప్పటివరకూ పిఠాపురంలో సో సో గా ఉన్న రెండు పార్టీల మధ్య గొడవలు.. నాగబాబు ఎంట్రీ తర్వాత తారాస్థాయికి చేరాయని అంటున్నారు. జయకేతనంలో ఆయన అలా కెలికి ఉండకపోతే.. ఇప్పుడు నాగబాబును అడ్డుకునే వరకు పరిస్థితి రాకపోయి ఉండేదని చెబుతున్నారు. పిఠాపురంలో పవన్ గెలిచారంటే అందరి సమిష్టి కృషి కాదనలేనిది. అందులో టీడీపీ నేత వర్మ త్యాగం, కమిటిమెంట్ తీసేయనిది. కానీ, పవన్ సింగిల్‌గా గెలిచారంటూ క్రెడిట్ అంతా తమ్ముడికే కట్టబెట్టారు నాగబాబు. వర్మను తక్కువ చేసేలా మాట్లాడారు. ఇన్నాళ్లూ అంతర్గతంగా ఉన్న ఇష్యూ.. ఇప్పుడిలా బహిర్గతం కావడం.. తోపులాట, గో బ్యాక్ నినాదాల వరకూ వెళ్లడం.. అంతా నాగబాబు వల్లేననేది తెలుగు తమ్ముళ్లు అంటున్న మాట. ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తరపున పిఠాపురంలో అభివృద్ధి ప్రోగ్రామ్స్ పేరుతో నాగబాబు యాక్టివ్ రోల్ ప్లే చేస్తుండటం వ్యూహాత్మకమేనని అంటున్నారు. అది పరోక్షంగా వర్మ పెత్తనానికి గండికొట్టే ప్రయత్నమని అందుకే టీడీపీ కార్యకర్తలు తిరగబడుతున్నారనే చర్చ నడుస్తోంది. చూడాలి ముందుముందు ఏం జరుగుతుందో...

## మాజీమంత్రి విడుదల రజని పై కేసు

కలగదని చెప్పారు. ఏజీ వాదనల కోసం విచారణ ఈనెల 8కి వాయిదా పడింది.2020 సెప్టెంబర్ 4న పల్నాడు జిల్లా యడ్ల పాడు మండలం విశ్వనా థుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌ను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, మూయించ కుండా ఉండాలంటే ఎమ్మెల్యేని కలవాలని హుకుం జారీ చేశారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాస రావు రజిని కార్యాలయానికి వెళ్లి కలిశారు. తన నియోజకవర్గ పరిధిలో వ్యాపారం నడవాలంటే అడిగినంత డబ్బులి వ్వాల్సిందేనని, మిగతా విషయాలు తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారితో చెప్పారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5 కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆరు రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజి లెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి ఆర్‌వీ ఈవోగా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా భారీ బృందంతో శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లి హడావుడి చేశారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే జాషువా విచారణకు వెళ్లారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ దాడుల సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక సిద్ధం చేశారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వాటిల్లిందనేది అందులో లేదు. ఈ నివేదిక డీజీకీ సమర్పించలేదు. అప్పట్లో ఈ సోదాల్లో పాల్గొన్న మిగతా అధికా రులను ఏసీబీ విచారించగా జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని ఆ తర్వాత విచారణ ఏమైందో కూడా తెలియదని వాంగ్మూలాలి చ్చారు.

## శ్రీరామనవమి



శ్రీరామనవమి రోజున
మా రాముని సీత పెళ్ళి మంగళప్రదమై
కూరిమితో జరుగంగను
పేరోలగమంత నిండు ప్రీతిగ రామా!

విరిచితివట శివధనువును
పరిణయ మాడంగ సీత వైభవమొప్పన్
పురుషోత్తమ నీ లీలలు
పరికించుట తరమె మాకు పావన రామా!

తనయుడవై కౌసల్యకు
జననమ్మొందిన దశరథ సమ్రాట్ పుత్రా!
జనక ప్రభు సుత చేగొని
జనరంజకుడైనవాడ జానకిరామా!

మందిర నిర్మాణమ్ములు
సుందరముగ జరుగుచుండె చూడగ
నిపుడున్
మందిరముల భక్తుల కను
విందులు గావించి నిలువవే రఘురామా!

భద్రాచలమందున్నను
భద్రముగా మమ్ముగాచు భారము నీదే
నిద్రకు ముందర నిను, చి
న్ ముద్ర నొకటి వేసి గొల్వ నోచితి రామా!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. Ph: 9440021734

# మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రేవూరి చిత్రపటానికి పాలాభిషేకం

- మాదాసి శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
- నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 05:**

టిఆర్ఎస్ అసమర్థ పాలన వలన ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నటువంటి వారికోసం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు 60 కంపెనీలను పరకాలకు నియోజకవర్గానికి తీసుకువచ్చి పరకాల చరిత్రలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి వారిని ఆర్థికంగా స్థిరపరచడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిలిచారని పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు.

శనివారం పరకాల పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మాత్యులు దుద్దిల శ్రీధర్ బాబు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సర కాలంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికలు ఇచ్చినటువంటి హామీ మేరకు 60 పెద్ద కంపెనీలతో భారీ ఉద్యోగ మేళ నిర్వహించి పరకాల చరిత్రలోనే ఒకేరోజు 2000 మందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిదని కొనియాడారు.

ప్రతిక్షణం పరకాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి యువజన కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇక మీదట కూడా నిరుద్యోగులు , యువతి యువకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అండగా ఉంటామని అన్నారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి యువజన కాంగ్రెస్ ప్రక్షాళన పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు ,మండల ఉపాధ్యక్షులు ,మండల కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా..

**జయభేరి, ఉప్పల్ :**

రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ నగర్ కాలనిలో 33 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మొదటి అంతస్తు కమ్యూనిటీ హాల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, BRS పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు బోసాని పవన్ జహాగీర్, కాలని అధ్యక్షుడు సంతోష్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు




**జయభేరి, ఉప్పల్ :**

అంబేద్కర్ సిద్ధాంతాలను పార్లమెంటులో ప్రవేశపెట్టిన వాడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కొనియాడారు. నాచారం రాఘవేంద్ర నగర్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. దళిత సంఘాల జేఏసీ వ్యవస్థాపకుడు నల్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, మాకుల సంజన్న, దేవులపల్లి యాదగిరి, ఎమ్మార్పీఎస్ అంజి మాదిగ, ఆరెపోగు ప్రమోద్, వేముల మారయ్య, కే అశోక్, ఏళ్ల సంతోష్, రమేష్, బొడ్డు శివ, బొజ్జ యాదగిరి, మల్లెల నర్సింగరావు, పల్లెర్ల నరేష్, రమేష్, దాసరి కర్ణ, హెచ్ఆర్ మోహన్, మామిడాల సంతోష్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, నరసింహ, వాసు, రఫిక్, రామచందర్, విజయ్, మహేష్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం కార్యక్రమం భేష్



**జయభేరి, వర్గల్, ఏప్రిల్ 05 :**

మల్లారెడ్డిపల్లి,గుంటిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు.. ఈ సందర్భంగా దాసరి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఎంతో మేలు చేస్తున్నదని ఎంతో ఆనందకరమైన విషయమని తెలిపారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు స్వామి, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ సందీప్ రెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, మాజీ ఎంపిపి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ జై బాపు పాదయాత్ర



**జయభేరి, వర్గల్, ఏప్రిల్ 05 :**

మల్లారెడ్డిపల్లి గుంటిపల్లి విలేజ్ లో పాదయాత్ర చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి రాజు మాట్లాడుతూ జై భీమ్ జై బాపు వారి త్యాగాలు మరువలేమని వాళ్ళ త్యాగాల ఫలితమే మనం ఎంత స్వచ్ఛంగా బతుకుతున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, మరియు వర్గల్ మండలం కాంగ్రెస్ ప్రెసిడెంట్ సందీప్ రెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవా సదనం నందు వారి చిత్రపటానికి పూలమాల అలంకరించి, జ్యోతి ప్రజలం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ వారి సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గం సభ్యులు మోటమర్రి పురుషోత్తం, అంకూరి సుగుణయ్య, గుమ్మడవల్లి కోటయ్య, అస్సం పాండరయ్య, ఆడిటర్ కాశిమల్ల చెన్నయ్య, ముషిని వీరయ్య, తదితరులు పాలుగొన్నారు.



## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి
- అట్టడుగు వర్గాల ఆశయ సాధనకు కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్
- గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 05 :**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో భారత రాజకీయాల్లో, సమాజంలో పెను మార్పులు తీసుకువచ్చినటువంటి మహనేత జగ్జీవన్ రామ్ అని అన్నారు. అట్టడుగు వర్గాల, అణగారిన వర్గాల కోసం పేద రహిత సమాజాన్ని తీర్చిదిద్దడం కోసం ఎంతో కృషి చేసిన మహనేత అన్నారు. భారతదేశంలో ప్రతి వ్యక్తి చదువుకోవాలి అట్టడుగు వర్గాలు అక్షరాస్యత సాధించాలని పరితపించిన నాయకుడు అని అన్నారు. అవినీతి, అక్రమాలు లేకుండా అట్టడుగు వర్గాలు, అనగారిన వర్గాలు ఆర్థికంగా ఉండాలని పూర్తి స్థాయిలో హక్కులను కాపాడుకునే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాస్తే జగ్జీవన్ రామ్ వాటికి సూచనలు చేస్తూ అమలు చేస్తూ దళిత వర్గాల కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని పేద ప్రజలను మోసం చేస్తుందని రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కళలను చిత్రం చేస్తూ ఆయన పేరును వాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసం చేస్తుందని మండిపడ్డారు. ఆరోజు మహనీయులు పడ్డ కష్టాలను అంతా ఇంతా కాదని గుర్తు చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కుతూ రాజ్యాంగం పేరుతో రాజకీయ లబ్ధి పొందుతూ ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ను దోచుకోవడం ఎమ్ఐఎమ్ కి పరిపాటి అయింది

ఈ సారి ఎమ్ఐఎమ్ కోటలు బద్దలు కొడతాం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 5:**

అందరూ తమకు సంఖ్యా బలం లేదంటున్నారు కానీ అభివృద్ధి ఆకాంక్షించేవారు బిజెపికి ఓటు వేయబోతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు మాదేనని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఎవరున్నా మజ్లిస్ కు హైదరాబాద్ రాసివ్వడం రివాజుగా మారిందని విమర్శించారు. ఈసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటీకి దూరంగా ఉన్నాయని చెప్పారు. అధికారంలో ఎవరుంటే వాళ్లతో అంటకాగి.. హైదరాబాద్ ను దోచుకోవడం ఎమ్ఐఎమ్ కి పరిపాటి అయిందని మండిపడ్డారు. ఈ సారి ఎమ్ఐఎమ్ కోటలు బద్దలు కొడతామని పేర్కొన్నారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజం అని అన్నారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది బిజెపినే అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజల బాగోగులు మా కర్తవ్యం

- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో వర్షాకాలానికి ముందస్తు చర్యలలో భాగంగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలని ఆదేశించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలనీల్లో వర్షాకాలం సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అధికారులు అన్ని అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ అధికారులతో సమావేశమై, కాలనీల్లోని ప్రస్తుత పరిస్థితులపై వివరంగా చర్చించారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో నాళాలు పొంగిపోర్లడం, రోడ్లు జలమయమవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.

**నాళాల శుభ్రత:** అన్ని నాళాలను శుభ్రం చేసి, వరదనీరు నిల్చే పరిస్థితులు రాకుండా చూడాలి.

**రోడ్ల మరమ్మత్తులు:** తడిసి ముద్దవుతున్న రహదారులను తక్షణమే మరమ్మత్తు చేసి, వర్షాకాలానికి ముందు ప్రజలకు నాణ్యమైన రవాణా సౌకర్యం కల్పించాలి.

**డ్రైనేజ్ వ్యవస్థ:** నీటి నిల్వలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, డ్రైనేజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి.

**హైటెన్షన్ రోడ్ పనులు:** అత్యంత అవసరమైన హైటెన్షన్ రోడ్ పనులను కూడా వర్షాకాలానికి ముందుగా పూర్తిచేయాలి. HMWS అధికారులు కూడా ముందస్తు జాగ్రత్తగా రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ఎలాంటి లీకేజీలు కాకుండా మంచి నీరు కూడా వృధా కాకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలి. తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. "ఇది కేవలం అధికారుల బాధ్యతే కాదు. ప్రజా ప్రతినిధిగా నేను కూడా ప్రతి పనిని పర్యవేక్షిస్తాను. ప్రజల బాగోగులు మా ప్రథమ కర్తవ్యం," అని పేర్కొన్నారు. ప్రజలు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సన్న బియ్యం పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం

- ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఇబ్రహీంపట్నం MLA మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి



**జయభేరి, ఇబ్రహీంపట్నం :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్ మండలం కేంద్రంలో మరియు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో రేషన్ షాప్ ల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో గౌరవ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు ముఖ్య అతిథి గా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా MLA మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేది ప్రజా ప్రభుత్వం ఉద్దేశం అని... అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని..మహాలక్ష్మి.. గృహ జ్యోతి... ఇందిరమ్మ ఇల్లు... ఇందిరమ్మ ఆత్మీయ బరోసా వంటి పథకాలను అందిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పేద ప్రజలు సంతోషంగా ఉండాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు...నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా 3 లక్షలవరకు స్వయం ఉపాధి కల్పించడం కోసం రుణాలను అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, DSO శ్రీనివాసరావు, ఎంఆర్వోలు సుదర్శన్ రెడ్డి, సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు నాయకులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జయభేరి, ములుగు, ఏప్రిల్ 05 :**

మండల కేంద్రమైన ములుగులో శనివారం భారత మాజీ ఉపరాష్ట్రపతి, బహుజనులకు మార్గదర్శి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బుడిగే మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, జడ్పి మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నల్ల శ్రీనివాస్, ఆయా పార్టీల నాయకులు నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి,కూతాడి శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, హనుమంత రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు హరిబాబు, శ్రీనివాస్ గౌడ్, కిష్టయ్య, మాజీ సర్పంచ్ చింతకింది కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి శోభ, సీనియర్ నాయకులు కొండు నరసింహులు, గాలయ్య, క్రిస్టఫర్, మల్లేశం, ఆంజనేయులు, రాజు ,నాగేష్, నాగులు, ఓంకార్, కుమార్, కృష్ణ, కనకయ్య, సంఘం నాయకులు బొంతల రాములు, సుతారి మహంకాళి, తూర్పుంటి రాజు, లక్ష్మణ్ ,కప్పెర స్వదేశ్, తాడెం నరేష్, వెంకటేశం, వేణు, బుడిగ నాగరాజు, మహేష్, శ్రీశైలం, ఇడ్లీ మల్లేశం, బిక్షపతి, యాదగిరి, నర్సింలు, చందు, కరుణాకర్, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం

**జయభేరి, దేవరకొండ :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శనివారం ఎర్రవెల్లి నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్), ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నేతలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి. జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి (ఆశన్న), పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినుల ఏడు రోజుల క్యాంపు




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర గిరిజన మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ యందు ఎన్ఎస్ఎస్ విద్యార్థినుల ఏడు రోజుల క్యాంపు నిర్వహణ కేవలం చదివే ప్రామాణికం కాకుండా సమాజ హితం కోరే కార్యక్రమాల్లోనూ విద్యార్థినులు భాగస్వామ్యులను చేయాలని సంకల్పములతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) రూపకల్పన చేసింది. ఈ క్రమంలోనే ప్రతి ఏటా ఎంపిక చేసిన ప్రాంతాల్లో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు శీతాకాలం, వేసవికాలం శిబిరాల నిర్వహణ ఏడు రోజులపాటు చేపట్టారు. మొదటిరోజు ర్యాలీతో ప్రారంభమై పచ్చదనం, పరిశుభ్రత, పుస్తక పఠనం, డ్రగ్స్ వినియోగం వాటి వలన కలిగే అనర్థాలు, టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన, చరవాణి వినియోగంతో నష్టాలు, బాల్య వివాహాలు, బాలిక విద్య, యోగా,కుల నిర్మూలన, శ్రమదానం, నీటి పొదుపు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తదితరా అంశాలపై స్థానికులకు ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు అవగాహన కల్పించడం జరిగింది. ఏడు రోజుల కార్యక్రమంలో చివరి రోజు హెచ్ఐవి పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఏడు రోజుల కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినులతో పాటుగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1ఎ. మీనేశ్వరి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 డాక్టర్ ఏ శ్యామల పాల్గొన్నారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్. శ్వేత తెలియజేశారు.

## శిరసనగండ్ల జాతరకు ప్రత్యేక బస్సులు




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా చారగొండ మండలం శిరసనగండ్ల జాతరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఇంచార్జ్ డీఎం రామ్మోహన్ రెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 6, 9,10 తేదీల్లో ప్రత్యేక బస్సులు నడుస్తాయని చెప్పారు. దేవరకొండ నుంచి రూ.60, డిండి బస్ స్టేషన్ నుంచి రూ.70 చార్జీలు వర్తిస్తాయని తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. దేవరకొండ ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు NVT, మాజీ కౌన్సిలర్ జయ ప్రకాష్ సభ్యులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం అధ్యక్షుడు NVT మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని చాంద్వా గ్రామం నందు జన్మించినారని, చిన్నతనంలోనే వివక్షను ఎదుర్కొన్నారని, బాపూజీగా ప్రసిద్ధి చెందారని, భారతీయ స్వాతంత్ర కార్యకర్తని, రాజకీయ నాయకుడిగా దాదాపు 30 సంవత్సరాలు పైగా వివిధ శాఖలో మంత్రిగా పనిచేశారని, భారతదేశ చరిత్రలోనే అతను ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని, స్వాతంత్ర సమరయోధుడు అని సంఘ సంస్కర్తని అలాంటి మహనీయుల జయంతి వర్ధంతిలను మరువరాదని యువత వారి ఆశయ సాధనకై ముందుండాలని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, ఎండి ఖాజా, వేణుగోపాల చారి, శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర చారి, మాకం మహేష్ ,ముంత నాగరాజు, నారాయణ, డాన్స్ మాస్టర్ జగన్ ,అశ్విని కుమార్, నాగరాజు, సురేష్, రవీందర్, కిరణ్ ,ప్రేమ్, కల్యాణ్, కుమార్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయ భూములను అమ్మి రాష్ట్ర అప్పను తీర్చేస్థితికి దిగజారిన కాంగ్రెస్ ప్రభుత్వం

- పేద ముస్లింల అభివృద్ధికి మలుపు వక్ఫ్ బిల్లు ఆమోదం
- బీజేపీ, మోడీ ప్రభుత్వము పై కాంగ్రెస్ విపక్షాల విషపూరిత రాజకీయ ప్రచారాన్ని తిప్పి కొట్టండి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, ఏప్రిల్ 05 :**



విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదు. బిజెపి పార్టీ ప్రజల అందరి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషిచేస్తుంది. శనివారం మహబూబాబాద్ లో జిల్లా అధ్యక్షులు వల్లబ్ వెంకట్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీళ్ల శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యాలయ భూములను అమ్మి రాష్ట్రం అప్పు తీర్చే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని రైతులను మహిళలను యువత ను విద్యార్థులను మోసం చేసిందని అన్నారు.

అదేవిధంగా గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థ లో జవాబుదారితనం,పరదర్శకత లోపించాయని అన్నారు. ముఖ్యంగా పేద ముస్లిం ల ప్రయోజనాలను దెబ్బతీసిందని అన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు. ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని, ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ మరియు ఇతర విపక్షాలు దేశములో అస్థిరతను సృష్టించడానికి ప్రయత్నించినా, బీజేపీ పై మోడీ పైన విషం చిమ్మిన మైనార్టీ వర్గాలు వక్ఫ్ సవరణ బిల్లును స్వాగతించాయి ఈ విషయాలను ప్రజలోకి తీసుక వెళ్ళాలి అని మోడీ కేంద్ర ప్రభుత్వం సబుకా సాథ్ సబుకా వికాస్ సబుకా విశ్వసు ఆధారముగా పని చేస్తుందని అన ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, అభివృద్ధి చెందిన భారత్ ను నిర్మిద్దామని అన్నారు. అదే విదంగా ఈ నెల 6 నుండి సంస్థాగతంగా జరగబోయే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, పార్టీ జెండాను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని, రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లాలని అదేవిదంగా 6 నుండి 12 వరకు ప్రతీ ఇంటిపై బిజెపి జెండా ఎగురావేయాలని, సంస్థాగతంగా పార్టీని బల పర్చుకోవాలని, ప్రజలు బిజెపి ని కోరుకుంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రామ్ చందర్ రావు, మహేష్, దేవిక, మురళి, శ్యామ్, గోవర్ధన్ రెడ్డి, అశోక్ వివిధ మండలాల అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మంబర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో అందరూ పాల్గొనాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

**జయభేరి, పరకాల, ఏప్రిల్ 05:**



రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్ర ఉద్యమంలా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని 1, 2 వార్డులలో పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నియోజకవర్గం కోఆర్డినేటర్ కూచన రవళి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేశారు. ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మతతత్వ రాజకీయాలకు పాల్పడుతూ, రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారుదేశ వ్యాప్తంగా ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తీసుకెళ్తున్నామన్నారు.మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలు కాపాడుకుంటూ ఉద్యమిద్దాం అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా యాత్ర కొనసాగిస్తున్నామన్నారు.

# భద్రాచలంకు గోటి తలంబ్రాలు అందించిన ఘనత గజ్వేల్ దే..

- భద్రాచల కళ్యాణ కరపత్రాలు గోడ పత్రికలు ఆవిష్కరణ
- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 05 :**



ఈ నెల 6 న భద్రాచల దేవస్థానంలో కన్నుల పండుగగా జరిగే సీతారాముల కళ్యాణంకు సంబందించిన కరపత్రాలు, గోడ పత్రికలను శనివారం నాడు ప్రజ్ఞాపూర్ లోని త్రిశక్తి ఆలయంలో ఆవిష్కరించిన ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక కళ్యాణార్థమే సీతారాముల కళ్యాణం జరుగుతుందన్నారు. రామకోటి రామరాజు ఈ మద్యే భద్రాచల దేవస్థానానికి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించడం గజ్వేల్ కే గర్వకారణం అన్నారు. భద్రాచల దేవస్థానం వారు ప్రతి కార్యక్రమంలో రామకోటి రామరాజును బాగాస్వామిని చేయడం ఆయన రామభక్తికి నిదర్శనం అన్నారు. గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంత తిరిగి గోటి తలంబ్రాలను లక్షలాది భక్తులచే ఓలిపించి అందించడం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించడం గజ్వేల్ కే గర్వకారణం అన్నారు.

సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామనామం ఎంతో శక్తివంతమైనది అటువంటి రామ నామాన్ని ప్రతి భక్తునిచే లిఖింప జేయడం రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిశక్తి దేవాలయం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కదుల దేవేందర్, కోశాధికారి శ్రీ రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కదుల ఎల్లేశం, కార్యదర్శి బెదరమైన మల్లేశం, శ్రీరామ్ రాజు, ఎల్లా వెంకటేశం, మహిళలు రొట్టెల భాగ్యలక్ష్మి, నందాస్ ఇందిరా, కొల్లూరి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో పీస్ కమిటీ సమావేశం

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 05 :**




శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పర్వదిన పండుగల సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు ఆధ్వర్యంలో పిఎన్ఆర్ గార్డెన్ లో పీస్ కమిటీ శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలు పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. ముఖ్యంగా యువతతో ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారు వారిపై ఒక నిఘా పెట్టాలని సూచించారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగే శోభాయాత్రలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆవేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఈ సమావేశంలో గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసయ్య, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు వివిధ మతాలకు చెందిన పెద్దలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన దాసరి

**జయభేరి, పరకాల, ఏప్రిల్ 05:**

పెద్దకోడెపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, తన్నీరు హరీష్ రావు టీం దాసరి రవి శనివారం తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి రవిని మాజీ మంత్రి సన్మానించారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు

- మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా శ్రీరామ నవమిని భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి రోజున ప్రతిఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్ర మూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ,సంతోషాలతో శ్రీరామనవమి జరుపుకోవాలని కోరారు.

## లబ్ధిదారులతో మంత్రి కోమటిరెడ్డి భోజనం

**జయభేరి, నల్గొండ:**

నల్లగొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డి గూడెంలో సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ వేముల వీరేశం, ఆర్డీవో అశోక్ రెడ్లతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తెలంగాణ ప్రభుత్వం.. రేషన్ కార్డుదారులందరికీ దొడ్డు బియ్యం స్థా నం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. దొడ్డు బియ్యం చాలామంది తినడం లేదని.. అది బ్లాక్ మార్కెట్ కు తరలి.. రేషన్ మాఫియా ద్వారా తిరిగి రీసైక్లింగ్ జరిగే బహిరంగ మార్కెట్లోకి వస్తుందన్నారు. నిజమైన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీతో.. రేషన్ మాఫియా కు చెక్ పడిందని మంత్రి తెలిపారు.

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

- అటవీశాఖ అధికారులు విధించిన రూ.25వేల జరిమానా
- అయోధ్య చౌరస్తాలో హరితహారం చెట్ల నరికివేత
- రూ.25 వేలు జరిమానా విధించిన అటవీ అధికారులు

జయభేరి, మేడ్చల్ :

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వాలు చెప్తుంటే మరోవైపు కొందరు ప్రభుత్వ ఆశయాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ హరితహారంలో నాటిన వందల మొక్కలను విచక్షణ రహితంగా నరికివేస్తున్నారు. వివరాల్లోకి వెళితే గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని అయోధ్య చౌరస్తాలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా రోడ్డు పక్కనే వందల మొక్కలు నాటారు.

మొక్కలు నాటి సంవత్సరాలు గడుస్తుండటంతో మొక్కలు ఏపుగా పెరిగాయి. ఇదిలా ఉండగా శనివారం కొందరు వ్యక్తులు రోడ్డును వెడల్పు చేసి సాకుతో ఎటువంటి అనుమతులు లేకుండా ఏపుగా పెరిగిన పచ్చని మొక్కలను జేసిబి, ట్రాక్టర్ లతో నేలమట్టం చేశారు. ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుతుంటే మరోవైపు పెరిగిన చెట్లను నరికివేయడం పై పలువురు అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు చెట్లను కొట్టివేసినందుకు సదరు వ్యక్తికి రూ.25 వేల జరిమానా విధించారు. భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం పచ్చని చెట్ల పెంపకం నిర్వహిస్తుందాని ఈ విధానానికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించి అనుమతులు లేకుండా మొక్కలను తొలగించిన, నరికివేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.







## పేదల సంక్షేమం.. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సాహోసో పేతా త్రిశక్తి నిర్ణయాలు సీఎం రేవంత్ రెడ్డికే సాధ్యం
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 05 :

పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీగిరిపల్లిలో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాహసోపేత నిర్ణయాలు సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రూ రెండు లక్షల పంట రుణమాఫీ, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం, యువతకు ఉపాధి కల్పన, 6 గ్యారంటీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా తదితర పథకాలతో పాటు సన్న బియ్యం పంపిణీతో సీఎం రేవంత్ రెడ్డి పేదల జీవితాలలో వెలుగులు నింపుతూ వారి పక్షపాతిగా నిలుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం లక్ష్యంగా ముందుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు కుమార్, చిమ్మిరెడ్డి, దప్పు గణేష్, కరుణాకర్, దప్పు మహేష్, నర్సింలు, సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

జయభేరి, మేడ్చల్:

గుండ్లపోచంపల్లిలో మున్సిపాలిటీలోని సబ్‌స్టేషన్‌లో అధిక సామర్థ్యం కలిగిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయగా శనివారం విద్యుత్ అధికారులు ప్రారంభించారు. రాబోయే వేసవిలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం, అధిక లోడ్‌ల సమస్య తీర్చడానికి వేసవి కార్యాచరణ ప్రణాళిక దష్ట్యా 33/11 కెవి గుండ్ల పోచంపల్లి సబ్ స్టేషన్ లో కొత్త 12.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

## తమిళనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రి చేతులు మీదగా పీహెచ్డీ పట్టా అందుకొన్న సురేష్

జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామ వాసి అయ్యిన గండి సురేష్ విద్య పై తనకి ఉన్న మక్కువతో ఎలా అయ్యిన ఉన్నత విద్యను అభ్యసించాలని పట్టుదలతో ఒక వైపు ఉద్యోగం చేసుకొంటూనే మరో వైపు ఉన్నత విద్యను కొనసాగించారు. భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన తమిళనాడు భారత్ యూనివర్సిటీ నుంచి ఇటువలే కెమిస్ట్రీలో పీహెచ్డీ ఐదు సంత్సరాలు కోర్సు పూర్తి అవ్వడంతో శుక్రవారం చెన్నైలో జరిగిన పీహెచ్డీ సర్టిఫికెట్ జారిలో పాల్గోని తమిళనాడు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి గోవా చెజియన్ చేతులు మీదగా పీహెచ్డీ పట్టాను అందుకొన్నారు.ఈ సందర్భంగా సురేష్ జయభేరి ప్రతినిధితో మాట్లాడుతూ ఈ విధంగా పక్క రాష్ట్రములో ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చేతులు మీదగా తన పీహెచ్డీ పట్టాను అందుకోవడం చాలా గర్వంగా ఉందని తన విజయంలో తనకి తొర్పాటు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేసారు.ఈ సందర్భంగా ఉన్నత విద్యాలో పీహెచ్డీ చేసినందుకు గాను పక్క రాష్ట్రములో పరవాడ గ్రామం పేరు వినిపించే విధంగా గుర్తింపు తెచ్చుకోన్నందుకు గండి సురేష్ను మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు అభినందించారు.




## బాబు జగజ్జీవన్ రావు జయంతి నిర్వహించిన సిఐటియు



జయభేరి, పరవాడ:

మండల కేంద్రమైన పరవాడలో ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి కార్యక్రమాన్ని శనివారం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి దేశం దేశంలో మొదటి దళిత ఉప ప్రధానమంత్రి కావడం మరోవైపు 50 సంవత్సరాలు కాలం ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేయడం పదవి కాలం అంతా దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని గని శెట్టి గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎమర్జెన్సీని వ్యతిరేకంగా పోరాడారని, మతోన్మాదానికి, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్రాన్ని సాధించడానికి తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. 1947లో ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ వద్ద భారతదేశం తరఫున కార్మికుల సంక్షేమం కోసం తమ భావాన్ని వ్యక్తీకరించినటువంటి వ్యక్తిని గని శెట్టి ఆయన గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె.సూరిబాబు. జె నూకరాజు, ములకలపల్లి శ్రీను, ములకలపల్లి పార్వతి, ములకలపల్లి రామలక్ష్మి, ములకలపల్లి దీపు, దుర్గా, అనిత దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవం

- శ్రీరామ నవమి కి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం ముస్తాబు



జయభేరి, మేడ్చల్ :

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ ఆలయాన్ని 400 సంవత్సరాల క్రితం అక్కన్న మదన్నలు నిర్మించారని స్థల పురాణం చెపుతుంది. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. నవమి వేడుకల్లో భాగంగా మొదటిరోజు శనివారం ఉదయం గణపతి హోమం నిర్వహించారు. నవమి రోజు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నల్గిగా అణువంశిక అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన రథాన్నికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని అర్చకుల నివాసం నుండి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఈ రథోత్సవంలో ప్రజలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. శ్రీరామ.. జయజయరామా... జానకిరామా... అంటూ శ్రీరామున్ని స్మరిస్తూ రథాన్ని ముందుకు తీసుకెళ్లారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 48 సంవత్సరాల తర్వాత గురువులను, మిత్రులను కలుసుకున్న పూర్వ విద్యార్థులు

జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలోని రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ జిల్లా పరిషత్ హైస్కూల్ 1977 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు 48 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా గురువులకు సన్మానం చేశారు 48 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషకమని పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు జ్ఞాపకాలను చెప్పుకొని చాలా సంతోషం వ్యక్తం చేశారు సాంస్కృత పాటలతోడ్యాన్సులతో అలరించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అప్పం గారి నరసింహరెడ్డి పోచయ్య రవికుమార్ మల్లేష్ గిరిజ ఇందిరా కుమారి మాట్లాడుతూ 48సంవత్సరాల మేమంతా కలుసుకోవడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాము ఆనాటి జ్ఞాపకాలు ఆనాటి గురువుల మర్యాదలు మాకు చెప్పినా విద్యాబుద్ధులు ఈరోజు మేము ఉన్నత స్థితిలో ఉన్నాము మాతోపాటు మాతో చదువుకున్న వారు అందరూ సంతోషంగా ఉన్నందుకు కోసం వ్యక్తం చేస్తున్నాము మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను ఈ కార్యక్రమంలో వీరేశం రామచందర్ రవీందర్ చారి మంజుల శ్రీశైలం గౌడ్ లక్ష్మారెడ్డి డివి నాగేందర్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.







## మహనీయుని ఆదర్శాలను పునికి పుచ్చుకోవాలి

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు
- లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ



జయభేరి, దేవరకొండ :

బాబు జగ్జీవన్ రావ్ మహోన్నత పార్లమెంటేరియన్ అని ఇలాంటి మహనీయుని జన్మదినాలు వర్ధంతి లను జరుపుకోవడంతో పాటు ఆయన ఆదర్శంగా తీసుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతిని పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ప్రధానిగా కొనసాగిన తరుణంలో బడుగు బలహీన వర్గాల కోసం ఆయన అనేక సంస్కరణలు తీసుకొచ్చారని జాతిపిత మహాత్మా గాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించారని తెలిపారు అంటరానితనం నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. బాపూజీ గా ప్రసిద్ధికెక్కిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడై స్వాతంత్ర సమరయోధుడుగా సామాజిక న్యాయ పోరాట యోధుడిగా కీర్తి కెక్కి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. అనగారిన వర్గాలకు దీపమై నిజమైన ప్రజాస్వామ్యవాది విశిష్ట కేంద్రమంత్రి సమర్థ పరిపాల దక్షుడుగా బాబు జగ్జీవన్ రామ్ కొనసాగారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిలుకూరి నిరంజన్ జెడ్ సి వనం భిక్షమయ్య, గోవిందు కొండయ్య , వనం శ్రీను, నీల బుచ్చయ్య,డాక్టర్ పి జె. సామ్సన్, శిరం దాసు కృష్ణయ్య, నల్ల మాద నారాయణరెడ్డి, కొండూరు ఆంజనేయులు, రేపాక శివ, దినేష్, వేణు గోపాల చారి, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల విలువగల 45 పందులను ఎత్తుకెళ్లిన దొంగలు

జయభేరి, చౌటుప్పల్:

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని బుడ్డ దశరథ కి చెందిన 45 పందులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడు గత 20 సంవత్సరాల నుండి పందులను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు షెడ్డు వద్ద ఎవరు లేని సమయంలో 45 పందులను ఎత్తుకెళ్లారు..ఎత్తుకెళ్లిన పందుల విలువ సుమారుగా 5 లక్షల రూపాయల వరకు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపాడు బాధితుడు. పోలీసులు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండ్లపోచంపల్లిలో ఘనంగా బాబూ జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

- వేడుకలో పాల్గొన్న అఖిలపక్షం నేతలు

జయభేరి, మేడ్చల్ :

ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు నేతలు అన్నారు. శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. దళిత పీడిత వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి చట్టాలను అమలు చేసిన గొప్ప నాయకుడు జగ్జీవన్‌రామ్ అని భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్లో అమలు పరచడం కోసం కూడా బాబు జగ్జీవన్ రామ్ గారు ముఖ్య పాత్ర పోషించారని, ఉప ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో రైతు, మహిళా చట్టాలను తీసుకురావడంలో కృషి చేశాడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున్, హేమంత్ రెడ్డి, బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెపల్లి సుధాకర్, మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు కిషన్, నాగరాజ్, బిఆర్ ఎస్ నాయకులు సంజీవ గౌడ్, కృష్ణ రెడ్డి, నరహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు నర్సింగ్ రావు, డప్పు మహేష్, ముక్కిడిగాళ్ల మహేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## రజనీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

జయభేరి, పరకాల ఏప్రిల్ 05:

హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదమల్ల రజినీకాంత్ కొద్దిరోజుల క్రితం మృతి చెందడం జరిగింది. శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రజినీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రజినీకాంత్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.



# మెగాస్టార్ సాహసం..

సినిమా ఇండస్ట్రీలో కొందరికి కొన్ని సెంటిమెంట్స్ ఉంటాయి. దాదాపు ఆ సెంటిమెంట్స్ ని అందరు ఫాలో అవుతుంటారు. అయితే కొన్ని సందర్భాలలో వాటిని బ్రేక్ చేయాల్సిన పరిస్థితి వస్తుంది. 24 ఏళ్ల తర్వాత చిరంజీవి ఓ సెంటిమెంట్ ని బ్రేక్ చేయబోతున్నారని తెలుస్తుంది. సాధారణంగా చిరంజీవి సినిమాల్లో ఆయన పాట పాడితే.. ఆసినిమా ఫ్లాప్ అవుతుందని ఓ నమ్మకం ఉంది. అందుకు కారణం గతంలో ఆయన పాట పాడిన సినిమాలు అన్ని ఫ్లాప్ అయ్యాయి. దాంతో గత 24 ఏళ్ళుగా ఆయన సినిమాల్లో పాటలు పాడింది లేదు. 1997 లో మాస్టర్ సినిమా కోసం 'తమ్ముడు అరే తమ్ముడు ఈ తికమక దిగులే ప్రేమంటే' అని పాట పాడిన చిరంజీవి ఈ సినిమాని హిట్ చేయలేకపోయాడ. ఇక 2001 లో వచ్చిన మృగరాజు సినిమా కోసం కూడా పాట పాడారు చిరంజీవి. 'అరె ఛాయ్ చటుక్కున్నా తాగరా భాయ్' అంటూ మాస్ సాంగ్ ను ఆలపించగా, సాంగ్ మంచి హిట్ అయింది కాని సినిమా ఫ్లాప్ అయింది. గుణశేఖర్ డైరెక్షన్ లో వచ్చిన మృగరాజు కాన్సెప్ట్ అంత అద్భుతంగా ఉన్నా.. సినిమా మాత్రం హిట్ అవ్వలేదు. ఇక అప్పటి నుంచి చిరంజీవి తన సినిమాల్లో పాటలు పాడటం తగ్గించారు. రీఎంట్రీ తర్వాత కూడా చిరంజీవి తన సినిమాలలో పాటలు పాడింది లేదు. కాని విశ్వంభర సినిమా కోసం చిరంజీవి తన గొంతు సవరించుకోబోతున్నట్టు తెలుస్తుంది. 24 ఏళ్ళ తర్వాత తన సెంటిమెంట్ ను బ్రేక్ చేసి.. మరోసారి సాహసం చేయబోతున్నారని తెలుస్తోంది. కీరవాణి చిరంజీవి కోసం ఓ అద్భుతమైన పాటను రెడీ చేయగా, ఈ పాటని త్వరలోనే చిరంజీవి పాడబోతున్నారట. మరి ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్ గా మారింది. ఇదిలా ఉంటే టాలీవుడ్ ఇండస్ట్రీలో కొందరు హీరోలు తమ సినిమాలలో పాటలు పాడగా, అవి హిట్ అయ్యాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అయితే చాలా కాలంగా తన సినిమాలకోసం ఒక్క పాట అయిన పాడుతుంటారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా కొన్ని పాటలు పాడారు. రవితేజ కూడా ఆలపించారు. రీసెంట్ గా వెంకటేష్ కూడా తన సినిమా కోసం ఓ పాట పాడారు

# ఏడాది చివర్లో 'కల్కి 2' మొదలు



ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' ప్రపంచవ్యాప్తంగా 1200కోట్ల వసూలు చేసింది. ఫ్రాంచైజీలో ఏ తొలి పార్ట్ కూ ఇంత కలెక్షన్ రాలేదు. ఆ విధంగా 'కల్కి 2898ఏడీ' ఆలిండియా రికార్డ్. తొలి పార్టే ఇంత వసూళ్లను రాబడితే.. ఇక మలి పార్ట్ రిలీజైతే పరిస్థితేంటి? అనేది అటు ప్రభాస్ అభిమానుల్లోనూ, సినీ విశ్లేషకుల్లోనూ నలుగుతున్న ప్రశ్న. ఇప్పటికే ఈ సినిమా సీక్వెల్ పై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. కొత్త కొత్త పాత్రలు కథలో ఎంట్రీ ఇచ్చాయి. భైరవ (ప్రభాస్).. కర్ణుడిగా తెరపై సాక్షాత్కరించాడు. కురుక్షేత్రంలో అర్జునుడిగా దేవరకొండ విజయ్ తళుక్కున మెరిశాడు. సుప్రీమ్ యాస్కిన్ గా కమల్ క్లైమాక్స్ లో విశ్వరూపం చూపించేశాడు.. ఇక అశ్వత్థామ సంగతి సరేసరి. సెకండ్ పార్ట్ లో ఈ పాత్రలు చేసే విన్యాసాలు ఎలా ఉంటాయి? అనే ఊహే రోమాంచితం చేస్తున్నది. ఇప్పటికే సెకండ్ పార్ట్ షూటింగ్ కూడా 40శాతం పూర్తయ్యిందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఓ సందర్భంలో చెప్పాడు కూడా. రీసెంట్ గా ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్ డేట్ ని నాగ్ అశ్విన్ మీడియాకు వెల్లడించారు. అన్నీ కుదిరితే.. ఈ ఏడాది చివర్లో 'కల్కి 2' షూటింగ్ మొదలుపెట్టనున్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రభాస్ ఫౌజీ, ది రాజాసాబ్ షూటింగ్స్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత ఆయన సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' సెట్ లోకి ఎంట్రీ ఇస్తారు. ఈ మూడూ అయ్యాక ఆయన 'కల్కి 2' చేస్తారా? 'సలార్ 2' మొదలుపెడతారా? అనే మీమాంస జనాల్లో ఉంది. నాగ్ అశ్విన్ ప్రకటనతో 'కల్కి 2' విషయంలో క్లారిటీ వచ్చేసింది.




# నిషా కళ్లతో మత్తెక్కిస్తోందిగా..

ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది కృతి శెట్టి. తొలి చిత్రంతోనే భారీ విజయాన్ని అందుకున్న ఈ అమ్మడు.. టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకున్నారు. కానీ ఆ తర్వాత ఈ అమ్మడు నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో కృతి శెట్టికి తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ చిత్రాల తర్వాత కృతికి తెలుగులో ది బెస్ట్ అనిపించే సినిమా ఏదీ రాలేదు. ప్రస్తుతం తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. కొన్నాళ్లుగా తెలుగులో ఆఫర్స్ కోసం ఎదురుచూస్తున్న కృతి.. ఇప్పుడు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మత్తెక్కిస్తోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన లేటేస్ట్ స్టన్నింగ్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఆమె మృదువైన, అందమైన లుక్స్ నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. చాక్లెట్ బ్రౌన్ ఆఫ్ షోల్డర్ డిజైన్ డ్రెస్ లో మరింత అందంగా ఆకర్షణీయంగా కనిపిస్తుంది కృతి శెట్టి. యాంటిథెసిస్ ఇన్ డ్రెస్ను డిజైన్ చేసింది. ప్రణిత అభి స్టైలింగ్ నిర్వహించింది. సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్ లో మాయ చేస్తోంది కృతి. కృతి శెట్టి చివరగా ARM మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఆమె లవ్ ఇన్సూరెన్స్ కంపెనీలో నటిస్తుంది. భారతీయ తమిళ సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీగా వస్తున్న ఈ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తుండగా.. లవ్ టుడే హీరో ప్రదీప్ రంగనాథన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో నిర్మిస్తున్నా. ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్ తోపాటు ఎస్.జె. సూర్య కీలకపాత్రలో నటించారు. యోగి బాబు, గౌరీ జి. కిషన్, మిస్కిన్, సీమాన్, ఆనందరాజ్, సునీల్ రెడ్డి సహాయక పాత్రలు పోషించారు.

# ఒంపుసొంపుల వయ్యారి...

సోషల్ మీడియాలో నెటిజన్లకు కునుకు లేకుండా చేస్తోంది బిగ్ బాస్ బ్యూటీ దివి వైద్య. రెగ్యులర్ గా క్రేజీ గ్లామర్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు తెగ వైరలవుతున్నాయి. అంతేకాదు అటు అందమైన ప్రేమ కవిత్వాలు సైతం అభిమానులతో పంచుకుంటుంది ఈ వయ్యారి. బిగ్ బాస్ రియాల్టీ షోతో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది దివి వైద్య. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఈ హైదరాబాదీ చిన్నది.. ఇప్పుడు సూపర్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. నిత్యం నెట్టింట చాలా యాక్టివ్ గా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. మహేష్ బాబు నటించిన మహర్షి, మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రాల్లో కీలకపాత్రలు పోషించింది. ఇటీవలే లంబసింగి సినిమాతో కథానాయికగానూ అలరించింది. ప్రస్తుతం దివి తెలుగులో మంచి అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ నిత్యం క్రేజీ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. బ్లూ కలర్ లెహంగాలో మరింత అందంగా మెరిసిపోతుంది దివి. బ్లూ కలర్ లెహంగాలో మోడ్రన్ టచ్ ఇస్తూ వయ్యారంగా ఫోటోలకు ఫోజులిచ్చింది దివి. అలాగే కొన్నాళ్లుగా తన ఫోటోలకు ప్రేమ కవిత్వాలను జోడిస్తూ నెటిజన్లను ఇంప్రెస్ చేస్తుంది ఈ వయ్యారి. ఇప్పుడు మరోసారి ప్రేమ కవిత్వం పంచుకుంది. "నువ్వు చూసి వెళ్ళిపోతావు.. నీకు కనపడని దృశ్యంలా నేను మిగిలిపోతాను.. నువ్వు కౌగిలించుకుని వెళ్ళిపోతావు..నేను స్పర్శ తాలూకు చెరసాలలో బందీనవుతాను" తను రాసాడంటూ ప్రేమ కవిత్వాన్ని పంచుకుంది. అటు సంప్రదాయ చీరకట్టులో.. ఇటు మోడ్రన్ డ్రెస్సులలో అందాల ఫోజులతో సోషల్ మీడియాను షేక్ చేస్తుంది దివి. కాటుక కళ్లతో.. చూడచక్కని రూపంతో చూసేందుకు రెండు కళ్లు సరిపోవు అనేట్టుగా హృదయాలను దొచేస్తుంది. ప్రస్తుతం తెలుగులో స్టార్ హీరోల సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ బిజీగా ఉన్న దివి.. అటు హీరోయిన్ గా సరైన అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇటీవలే లంబసింగి సినిమాతో అలరించిన సంగతి తెలిసిందే.








# ఈ వారం బాక్సాఫీస్ ఫుల్ డల్.. పెట్టిన ఖర్చు కూడా రాలేదా?

శుక్రవారం వచ్చిందంటే థియేటర్స్ దగ్గర సందడి ఏ రేంజ్ లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్న సినిమాలతో పాటు పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చి తెగ సందడి చేస్తుంటాయి. ఓటీటీలు వచ్చాక థియేటర్స్ కి ప్రేక్షకుల రాక తక్కువ అవుతుందని అందరు అనుకున్నారు. కాని సినిమాకి మంచి టాక్ వస్తే థియేటర్స్ కూడా కళకళలాడుతున్నాయి. అయితే గతవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన రాబిన్ హుడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలలో మ్యాడ్ స్క్వేర్ చిత్రం మంచి హిట్ టాక్ పొంది అదిరిపోయే వసూళ్లని రాబడుతుంది. అయితే ఈ వారం కూడా కొన్ని మూవీస్ థియేటర్లలో విడుదల అయ్యాయి. పెద్ద సినిమాల సందడి లేకపోయినా.. పలు చిన్న మూవీలు ఏప్రిల్ మొదటి వారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిలో లైఫ్ (లవ్ యువర్ ఫాదర్), రామ్ గోపాల్ వర్మ శారీతోపాటు 28 డిగ్రీ సెల్సియస్ వంటి చిన్న చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అలానే వాటితో పాటు 34 ఏళ్ల తర్వాత నందమూరి బాలకృష్ణ క్లాసిక్ హిట్ చిత్రం ఆదిత్య 369 మూవీ కూడా రీరిలీజ్ అయింది. ఇ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ఆర్య2 చిత్రం 17 సంవత్సరాల తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమాలలో ఏ సినిమా కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది.

ఆదిత్య 369 మూవీ అప్పట్లో ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు రీరిలీజ్ లోను సంచలనం సృష్టిస్తుందని అనుకున్నారు. ఇందుకోసం భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించగా, ఆ వేడుకకి బాలయ్య హాజరై అనేక ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రీ రిలీజ్ లో ఆదిత్య 369కు ఊహించని వసూళ్లు వస్తాయని అనుకున్నారు. కాని థియేటర్స్ దగ్గర ఆడియన్సే కరువయ్యారు. ఈ సినిమాను 4కే వెర్షన్ గా మార్చడానికి పెట్టిన ఖర్చు కూడా రాలేదని టాక్ నడుసక్తుంది. ఇక ఆర్య2 చిత్రం కొన్ని చోట్ల మోస్తరు కలెక్షన్స్ ని రాబట్టినట్టు తెలుస్తుంది. రామ్ గోపాల్ వర్మ శారీ మూవీ అయితే 10% ఓపెనింగ్ కూడా సాధించలేకపోయింది. మిగతా చిన్న చిత్రాలు ఫ్లాపులుగా నిలిచాయి. మొత్తానికి ఈ ఫ్రైడే డ్రైడేగా మారిందని చెప్పాలి. అనుకున్న వసూళ్లు ఏ మూవీ రాబట్టలేకపోయింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com